# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

**గురువారం, మార్చి 14, 2013**

**13 వ శా. స. XII సమావేశం, వాల్యూం -- I నంబరు -- 1**

**శక సంవత్సరం – 1934, ఫాల్గుణం –23**

## THURSDAY, THE 14th MARCH, 2013

**13 L.A. XII SESSION, VOL— I No. - 1**

**23 - Phalgun, 1934 - S.E.**

#


శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పి. కిష్టా రెడ్డి |
| | | శ్రీ జి. వెంకట శేషు |
| | | శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు |
| | | శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి |
| | | శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి.గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణ రావు |
| | | శ్రీ జి. వెంకటకృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ హెచ్. ఎ. షఫీ |
| | | శ్రీ ఎం. విజయ రాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి. వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి. బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |
| | | శ్రీ కె. రాజ్ కుమార్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీ ఎస్. రామ నరసింహం |
| | | శ్రీమతి టి. సత్యవేద కుమారి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ బి.ప్రభాకర్ రావు |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(12వ సమావేశం : మొదటి రోజు)**

**గురువారం, మార్చి 14, 2013**

**సభ ఉ. గం.9.02 లకు ప్రారంభమైనది**

**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

----------

# విషయ సూచిక

**1. సభా కార్యక్రమం**

**వాయిదా తీర్మానాల అనుమతించుట గురించి**

2. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

3. సభా సమక్షంలో పెట్టబడిన పత్రం

4. ప్రకటన

**హైదరాబాద్, దిల్‌సుఖ్‌నగర్ బస్‌స్టాప్ వద్ద జరిగిన బాంబు ప్రేలుడు సంఘటనలో మరణించిన వారికి సంతాపం**

**5. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మరియు శాసన పరిషత్ సభ్యులను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం**

6. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు అర్పించే తీర్మానానికి సవరణల స్వీకరణ గురించి

**&&&&&&&&&**

ఉ.9.00

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ**

**గురువారం, మార్చి 14, 2013**

***

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతించుట గురించి

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'విద్యుత్ రాక – రైతన్నల పోక', 'చీకటి రాజ్యం', 'వ్యవసాయానికి తొమ్మిది గంటలు విద్యుత్ సరఫరా చేయాలి', 'పెంచిన చార్జీలు వెంటనే ఉపసంహరించుకోవాలి' అని వ్రాసివున్న ప్లకార్డులు అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శిస్తూ, పోడియం వద్దకు చేరి "కరెంటు కోతలు నిలిపివేయాలి", "అసమర్థ ప్రభుత్వం గద్దె దిగాలి" విద్యుత్ విషయంలో రాష్ట్రం పెద్దఎత్తున ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చ జరగాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించారు.)

మిస్టర్ స్పీకర్ : ప్రజా సమస్యలను చర్చించడానికి ఇంతకన్నా గొప్ప వేదిక మీకు దొరకదు, దయచేసి ఈ వేదికను ఉపయోగించుకోండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'చర్చకు అనుమతించాలి' అని నినాదాలు చేయసాగారు)

తప్పకుండా అనుమతిస్తాను. చర్చ గురించి అడుగుతున్నారు, చర్చలో పాల్గొనండి.

(టీఆర్‌యస్ సభ్యులు 'జై తెలంగాణా' అంటూ తెలంగాణాపై వెంటనే సభలో తీర్మానం ప్రవేశపెట్టాలని నినాదాలు చేస్తూ పోడియం వద్దకు వెళ్లారు)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు చేరుకుని 'కరెంటు కోతలు, చార్జీల' విషయమై చర్చ జరగాలని నినాదాలు చేశారు.)

Adjournment Motions have been received today.

Adjournment Motion given notice of by Sri Muddukrishnama Naidu and others, Smt. Bhuma Shobha Nagi Reddy Garu and others, Sri Akbaruddin Owaisi Garu and others, Sri G. Mallesh Garu and others, Sri Julakanti Ranga Reddy Garu regarding the need to discuss on prolonged Power cuts and proposed hike in Power Tariff is disallowed.

Adjournment Motion given notice of by Sri Etala Rajender Garu and others, Dr.Nagam Janardhan Reddy Garu regarding the need to adopt a Resolution for formation of separate Telangana State is disallowed.

Adjournment Motion given notice of by Sri E.Lakshminarayana Garu regarding the need to discuss the recent bomb blasts at Dilshuknagar is disallowed.

('వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గించాలని, అసమర్థ ప్రభుత్వం దిగిపోవాలి' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నినాదాలు కొనసాగించారు.)

దయచేసి కూర్చొని చర్చలో పాల్గొనండి.

(టీఆర్‌యస్ సభ్యులు 'జై తెలంగాణా' అంటూ నినాదాలు కొనసాగించారు)

I request all the Members to please go back to your seats.

I appeal to all the Members to please go back to your seats.

Now, the House is adjourned at 9.10 a.m. to meet again at 10.a.m.

**(The House then adjourned at 9.10 a.m. to meet again at I 10.00 a.m.)**

ఉ.10.20

(స్వల్ప విరామానంతరం సభ తిరిగి ఉ.10.27 ని.లకు సమావేశమైంది.
గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

***

(తెలుగుదేశం, తెలంగాణ రాష్ట్ర సమతి పార్టీలకు చెందిన సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ స్పీకర్ పోడియం వద్దకు చేరుకున్నారు).

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్ః దయచేసి సహకరించండి.

( "పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి, విద్యుత్ కోతలను ఎత్తివేయాలి" అని పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు).

మిష్టర్ స్పీకర్ః దయచేసి సహకరించండి.

(ఇంతలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు "పిల్లల చదువులు - గాలిలో దీపాలు" అని రాసి వున్న ప్లకార్డును ప్రదర్శిస్తూ వెల్‌లోకి వచ్చారు).

మిష్టర్ స్పీకర్ః దయచేసి సహకరించండి. Please cooperate. Please go back to your seats.

(అంతరాయం)

I request the members to please go back to their seats. Please cooperate.

(పోడియం వద్దనున్న తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు "తెలంగాణ రాష్ట్ర సాధనకు సభలో తీర్మానం చేయాలి, అసమర్థ ప్రభుత్వం దిగిపోవాలి, జై తెలంగాణా - జై తెలంగాణా" అంటూ నినాదాలు చేయసాగారు).

ఉ. 10.30

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః దయచేసి అందరూ సహకరించండి.

(పోడియం వద్ద ఉన్న తెలుగు దేశం , తెలంగాణా రాష్ట్ర సమితి , యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేయసాగారు )

మీ మీ సీట్లలో కూర్చోండి.

( పోడియం వద్ద ఉన్న తెలుగు దేశం పార్టీ సభ్యులు ' రాష్ట్రంలో రైతాంగానికి 12 గంటలు కరెంటు ఇవ్వాలి, పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి ' అంటూ నినాదాలు చేయసాగారు )

సభా సమయాన్ని వృధా చేసుకుంటున్నారు, దయచేసి సహకరించాలి.

( పోడియం వద్ద ఉన్న సభ్యుల నుండి నినాదాలు )

Please go back to your seats. చర్చలో పాల్గొన్నప్పుడు మాట్లాడండి. విద్యుత్ సమస్య మీద చర్చలో పాల్గొనండి. You must cooperate., Please go back to your seats.

( అంతరాయం )

All the questions are .postponed. All the Papers included in the Agenda are deemed to have been laid or placed on the Table of the House as the case may be.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

MR. SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

1.A copy of the Jawaharlal Nehru Technological Universities (Amendment) Ordinance, 2013 (A.P. Ordinance No.1 of 2013), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

2 A copy of the Andhra Pradesh Education (Amendment) Ordinance, 2013 (A.P. Ordinance No 2 of 2013, as required under Clause 2 (a) of Article 213 of the Constitution of India

3 A copy of the 35th Annual Report of the Andhra Pradesh State Seeds Development Corporation Limited for the year 2011-12, as required under Section 619-A (2) of the Companies Act, 1956.

4 A copy of the 36th Annual Report of the Andhra Pradesh Forest Development Corporation Limited for the year 2010-11, as required under Section 619-A of the Companies Act, 1956.

5 A copy of the 25th Annual Report of the Andhra Pradesh Beverages Corporation Limited for the year 2011-12 as required under Section 619 (3) of the Companies Act, 1956.

6 A copy in each of the 34th, 35th, 36th and 37th Annual Reports and Accounts of the Leather Industries development Corporation of Andhra Pradesh Limited for the years 2006-2007, 2007-08, 2008-09 and 2009-10 respectively, as required under Section 619-A (3) of the Companies Act, 1956.

## సభా సమక్షంలో పెట్టబడిన పత్రం

MR. SPEAKER: The Paper is deemed to have been placed on the Table of the House.

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 13th March, 2013..

I have to acquaint to the House that on 13th March, 2013, His Excellency the Governor was pleased to address the Members of this House. A true copy of the address was laid on the Table of the House

Now we will take up condolence.

దయచేసి కూర్చోండి. దయచేసి అందరూ సహకరించండి. మీ మీ స్థానాలలో దయచేసి కూర్చోండి. దయచేసి సహకరించండి.

( పోడియం వద్ద ఉన్న సభ్యులు తమ తమ స్థానాలలో కూర్చున్నారు )

## ప్రకటన

## హైదరాబాద్, దిల్‌సుఖ్‌నగర్ బస్‌స్టాప్ వద్ద జరిగిన బాంబు ప్రేలుడు సంఘటనలో మరణించిన వారికి సంతాపం

హైదరాబాదులోని దిల్‌సుఖ్‌నగర్ వద్ద 2013, ఫిబ్రవరి 21వ తేదీన 17 మంది అమాయకులను బలిగొన్న, 119 మందిని క్షతగాత్రులను చేసిన అమానుష ఘోర పేలుడు ఘటనను ఈ సభ ముక్త కంఠంతో ఖండిస్తున్నది. ఈ దుర్ఘటనలో మరణించిన వ్యక్తుల కుటుంబ సభ్యులకు ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ క్షతగాత్రులైన వారు త్వరగా కోలుకోవాలని ఈ సభ మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్నది. ఈ విషాద సంఘటనలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ. కొద్ది నిమిషాల పాటు మౌనం పాటిద్దాం.

( అనంతరం సభ కొద్ది నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది )

( టిఆర్ఎస్ సభ్యులు శ్రీ టి. హరీష్ రావు పోడియం వద్దకు చేరుకొని '' తెలంగాణా రాష్ట్రం కోసం 1000 మంది చని పోయారు, వారి ఆత్మ శాంతి కొరకు సంతాప తీర్మానం పెట్టండి, చనిపోయిన యువకులు ఈ రాష్ట్రపౌరులు '' అంటూ మాట్లాడసాగారు )

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మరియు శాసన పరిషత్ సభ్యులను ఉద్దేశించి గౌరవనీయ రాష్ట్ర గవర్నర్ చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం

.MR. SPEAKER: Mr. Kanna Babu from the Congress Party proposes the Motion of Thanks on the Governor's Address.

SRI K. KANNA BABU(Kakinada - Rural): Sir, I beg to move :

" That an Address be presented to the Governor as follows:

"That the Members of XIII Andhra Pradesh Legislative Assembly assembled in this Twelfth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Assembly on 13-3-2013. "

SRI E. ANIL KUMAR (Balkonda): Sir, I am seconding the motion moved by Sri K. Kanna Babu.

MR. SPEAKER : Motion moved. I have got an announcement to make.

## గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు అర్పించే తీర్మానానికి సవరణల స్వీకరణ గురించి

Re: Amendments to Governor's Address.

MR. SPEAKER: I am to announce to the House that amendments to the Motion of Thanks on the Governor's Address will be received by the Secretary to State Legislature up to 2-00 p.m. on 15th March, 2013.

(ఈ సందర్భంలో తెలుగు దేశం, తెలంగాణా రాష్ట్ర సమితి, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్లకార్డులు పట్టుకొని పోడియం వద్దకు చేరుకొని నినాదాలు చేయసాగారు )

శ్రీ కె.కన్నబాబు : అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి సంబంధించి కృతజ్ఞతలు తెలియచేయాలనుకుంటున్నాను. 13.3.13వ తేదీన శాసన సభని ఉద్దేశించి గవర్నర్‌గారు దయతో చేసిన ప్రసంగానికి 13వ శాసన సభ 12వ సమావేశానికి హాజరైన సభ్యులు కృతజ్ఞతాబద్ధులైనారని తెలియచేస్తున్నాను. నిన్న ఈ సభను ఉద్ధేశించి గౌరవ గవర్నర్ గారు చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంలో నాకు ప్రసంగించడానికి అవకాశం ఇచ్చినందుకుగాను మా నాయకులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను......

( అంతరాయం )

MR. SPEAKER : Now the House is adjourned for half-an-hour.

(Then at 10-40 a.m. the House was adjourned for half-an-hour.) .

ఉ.11.10

( సభ ఉదయం 11.17 గం.లకు తిరిగి సమావేశమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

(అంతరాయం)

**(తెలుగుదేశం, తెలంగాణా రాష్ట్ర సమితి మరియు యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీకి, సి.పి.ఐ., సి.పి.ఐ.(ఎమ్) చెందిన కొంత మంది శాసన సభ్యులు గౌ. సభాపతి పోడియం వద్దకు వచ్చారు)**

**'అప్రకటిత విద్యుత్ కోతతో తల్లడిల్లుతున్న రైతాంగం' 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, ఇది దొంగల రాజ్యం, చీకటి రాజ్యం' ' తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుపై తీర్మానాన్ని శాసనసభలో చేయాలి' వంటి నినాదాలు వ్రాసి ఉన్న ప్లకార్డులను కొంత మంది సభ్యులు ప్రదర్శించారు.**

మిస్టర్ స్పీకర్ : దయచేసి మీ మీ స్థానాల్లో కూర్చోండి. గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగే చర్చలో విస్తృతంగా మాట్లాడడానికి మీకు అవకాశం ఉంది. ఆ సమయంలో మీరు ఎటువంటి సమస్యపైనైనా మాట్లాడవచ్చు.

(అంతరాయం)

(చిన్న పరిశ్రమలు మూత పడుతున్నాయి, పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలను పెంచారంటూ కొంత మంది సభ్యులు నినాదాలు చేశారు)

మిస్టర్ స్పీకర్ : దయచేసి మీ మీ స్థానాల్లో కూర్చోండి. సభ సజావుగా సాగడానికి సహకరించండి. సభా సమయాన్ని వినియోగించుకొని చర్చలో పాల్గొనండి.

(అంతరాయం)

**ఉ.11.20**

(ఆ దశలో సిపిఐ మరియు సిపిఐఎమ్ సభా పక్ష నాయకులు వెల్‌లోకి ప్రవేశించారు)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ గోబ్యాక్ టు యువర్ సీట్స్...... దయచేసి సహకరించండి.........

(స్పీకర్ పోడియంను చుట్టుముట్టి వున్న తెలుగుదేశం, తెలంగాణా రాష్ట్ర సమితి, వైఎస్ఆర్ కాంగ్రెస్, సిపిఐ, సిపిఐఎమ్ పార్టీలకు చెందిన సభ్యులు ప్లకార్డులను పట్టుకొని "పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని", అప్రకటిత విద్యుత్ కోతలను ఎత్తివేయాలని", రైతాంగానికి తొమ్మిది గంటల పాటు విద్యుత్ సరఫరా చేయాలని" తమ తమ నినాదాలను కొనసాగించసాగారు.)

మిస్టర్ స్పీకర్ః దయచేసి సహకరించండి. ఈ విధంగా సభా సమయాన్ని వృధా చేయకుండా చర్చల్లో పాల్గొని మీరు లేవనెత్తుతున్న ప్రజా సమస్యల పైన మాట్లాడండి...... సభా సమయాన్ని మీరు ఉపయోగించుకోండి........ విద్యుత్ సమస్యలపైన మీరు చర్చల్లో పాల్గొనండి..........

(పోడియం వద్ద వున్న సభ్యులచే తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః మీకు మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు దానిని వినియోగించుకొని మీరు ప్రభుత్వాన్ని తప్పకుండా అడగండి.......

(ఒకటి రెండు కోట్లు కాదు సార్, పెంచిన రూ.36,000 కోట్ల విద్యుత్ ఛార్జీల భారాన్ని వెంటనే తగ్గించాలని పోడియం వద్ద వున్న సభ్యులు నినాదాలు చేసారు.)

మిస్టర్ స్పీకర్ః పార్టీలకు చెందిన ఆనరబుల్ లీడర్స్ వెల్ లోకి రాకూడదు. మీరైనా కనీసం మీ సీట్లకు వెళ్లి కూర్చొండి.

( పోడియం వద్ద వున్న సభ్యులచే అంతరాయం కొనసాగింపు )

మిస్టర్ స్పీకర్ః దయచేసి సహకరించండి........ దటీజ్ నాట్ ప్రాపర్....... డోన్ట్ డూ దట్.......
ప్లీజ్ గోబ్యాక్ టు యువర్ సీట్స్........ దయచేసి సహకరించండి. సభా సమయాన్ని వృధా చేయకండి. దయచేసి చర్చల్లో పాల్గొని మీరు ఆ సమస్యల పైన మాట్లాడండి.......

(పోడియం వద్ద వున్న సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కోఆపరేట్..... దయచేసి సహకరించండి...... ప్లీజ్ కాల్ బ్యాక్ యువర్ మెంబర్స్......

(పోడియం వద్ద వున్న సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: House is adjourned to meet again at 9.00 A.M. tomorrow.

(The House then adjourned at 11.22 A.M. to meet again at 9.00A.M. on 15th March,2013. )